
## కాంగ్రెసోళ్లు వస్తే కరెంటు కష్టాలు తప్పవు



నాడు కాంగ్రెస్ హయాంలో వచ్చీరాని కరెంటుతో రైతులం రాత్రిళ్లు బాయికాడనే పడుకునేటోళ్లం. లోవోల్టేజీ కరెంటుతో స్టార్టర్‌లలో పుల్లలు పెట్టి తలాపుకు స్టార్టర్లు పెట్టుకునేవాళ్లం. రాత్రిపూట కరెంటుతో ఎందరో రైతులు పాములు, తేళ్ల కాటుకు గురై చనిపోయారు. నేను 30 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నా. కానీ, గతంలో ఎప్పుడు కూడా ఇంత మంచిగా కరెంటు చూడలేదు. సీఎం కేసీఆర్ నాణ్యమైన కరెంటు ఇస్తున్నారు. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంటు చాలంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలంటున్నరు. వాళ్లు వస్తే మంచిగా వచ్చే కరెంటును ఆగం చేస్తారు. మర్చిపోయి కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులకు మళ్లీ కష్టాలు తప్పవు. రైతులంతా జాగ్రత్తగా ఉండాలి. 24 గంటల కరెంటు ఇచ్చే ప్రభుత్వానికి అండగా నిలువాలి.

**–వారాల సోమన్న, రైతు, పెద్దపడిశాల, గుండాల**

**10 హెచ్‌పీ మోటర్లు రైతులకు గుదిబండ**



# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



“ వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అవసరం లేదు.. రైతులంతా 10 హెచ్‌పీ మోటర్లు వాడాలంటూ కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై రైతాంగం భగ్గుమంటున్నది. రైతులకు వ్యతిరేకంగా అడ్డగోలుగా వాగడం మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. స్వరాష్ట్రంలో, సీఎం కేసీఆర్ నాయకత్వంలో 24 గంటల కరెంటు సరఫరాను చూసి ఓర్వలేక ఇష్టమొచ్చినట్లు ప్రకటనలు చేస్తున్నారని మండి పడుతున్నది. కుట్రల కాంగ్రెస్‌కు ముకుతాడు వేయాల్సిందేనని స్పష్టం చేస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో బాధలు పెట్టిన కాంగ్రెస్ తమకు వద్దని, బీఆర్‌ఎస్ పార్టీకే తమ మద్దతు అని తేల్చి చెబుతున్నది.


# 3 గంటల కరెంటిస్తే మునుగుడే





భూసమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో భూములకు సంబంధించిన కొట్లాటలు, కేసులకు చెక్ పడింది. ఎవరి భూమి వారి పేరుపై నిక్షిప్తమై ఉండడంతో రైతులంతా భరోసాతో ఉన్నారు. రైతుబంధు సాయాన్ని సులభంగా రైతుల ఖాతాల్లో వేయగలుగుతున్నారు. అలాంటి పాదర్శక పోర్టల్‌ను తాము అధికారంలోకి వస్తే దానిని రద్దు చేసి భూమాత పోర్టల్ తీసుకొచ్చి మళ్లీ పాత పద్ధతే అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ పాతరోజులే వస్తాయని, పట్వారీల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

# ధరణి లేకుంటే దోపిడే..





పైరవీకారులు రాజ్యమేలుతరు
రైతులను ముంచాలని కాంగ్రెస్ చూస్తున్నది
ఆ పార్టీపై ఆగ్రహం
వ్యక్తం చేస్తున్న రైతాంగం

## మళ్లీ ఎనకటి కాలం వస్తది

### టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై మండిపడుతున్న రైతాంగం

### కాంగ్రెస్‌ది కరెంటు కోతల పాలన



సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల ఉచిత కరెంటుతో పసిడి పంటలు పండిస్తున్నాం. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా చిన్న, సన్నకారు రైతులు 10 హెచ్‌పీ మోటర్లు వాడాలనే ది కరెక్ట్ కాదు. రాజకీయాల కోసం రైతులను మోసం చేయాలని చూడొద్దు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కరెంటు ఫుల్‌గా ఉంటుండడంతో రైతులు తమకు వీలున్న సమయంలో బోర్లు పెట్టుకుంటున్నారు. మాకు 8ఎకరాల భూమి ఉంది. 5 హెచ్‌పీ మోటరుతోనే సరిపడా నీళ్లు అందిస్తున్నాం. బీఆర్‌ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తుంటే కాంగ్రెసోళ్లు 3గంటల కరెంటు సరిపోతది, 10హెచ్‌పీ మోటర్లు వాడాలి అనడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం. 3గంటల కరెంటుతో 10గుంటల భూమి కూడా పారదు. 10హెచ్‌పీ మోటర్లతో బోర్లు వట్టిపోయే ప్రమాదం ఉంది. రైతులు కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు.

**–రాజుగౌడ్, యువ రైతు, ఆలేరు**

### కరెంటుపై కాంగ్రెస్ మాటలు బూటకం



ఇందిరమ్మ రాజ్యం పేరుతో రైతులను మరోసారి నట్టేట ముంచేందుకు కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 3 గంటల కరెంట్‌తోపాటు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలని అనడం సిగ్గుచేటు. నాకు 30ఎకరాల భూమి ఉంది. సీఎం కేసీఆర్ ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంటుతో మొత్తం వరి సాగు చేస్తూ సంతోషంగా ఉన్నా. కానీ, కాంగ్రెస్ నాయకులు 3 గంటల కరెంట్ ఇస్తే చాలంటున్నరు. 3 గంటల కరెంటు ఇస్తే ఎకరం కూడా పారదనే తెలివిలేని దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులు. ఎద్దుకు, వ్యవసాయానికి తేడా తెలియని వారు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటున్నారు. గ్రామాల్లో 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లే ఉంటాయన్న సంగతి కూడా తెలియదు. 10 హెచ్‌పీ మోటర్లకు ఖర్చు ఎక్కువైతదన్న సోయి కూడా లేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీరాని కరెంటుతో 3 ఎకరాలు సాగుచేస్తే ఎకరం కూడా పారలేదు. చేతికి వచ్చిన చేలు ఎండిపోయాయి. లోఓల్టేజీ సమస్యతో మోటర్లు, స్టార్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలి నానా ఇబ్బందులు పడ్డాం. అట్లాంటి కాంగ్రెస్ వాళ్లు ఇప్పుడు గ్రామాలకు వచ్చి ఓట్లు అడిగితే తరిమికొడతాం.

**–పంజాల వెంకటేశ్‌గౌడ్, రైతు, రాయిపల్లి, ఆత్మకూరు(ఎం)**

### కాంగ్రెస్‌కు కరెంటు షాక్ తప్పదు



రైతులను 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటున్న కాంగ్రెస్ నాయకులకు కరెంటు షాక్ తప్పదు. వాళ్లకు వ్యవసాయంపై ఏమాత్రం అవగాహన లేక అలా మాట్లాడుతున్నారు. 10 హెచ్‌పీ మోటర్లకు ఎంత ఖర్చు వస్తుందో వారికి తెలియదు. మోటరు కొనుగోలు చేసి కరెంటు వైర్లన్నీ మార్చాలె. లక్ష ఖర్చవుతుంది. అదంతా ఎవరు భరించాలి. రేవంత్‌రెడ్డి ఇంట్లో నుంచి ఇస్తాడా ? 5హెచ్‌పీ మోటర్లతోనే పొలాలు మంచిగా పారించుకోవచ్చు. అంతేకాకుండా 3 గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే రైతులు ఆగం కావాల్సిందే. రైతులంతా అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్‌కు ఓటేసి కష్టాలు కొనితెచ్చుకోవద్దు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ నేతృత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటుతో రైతులంతా సంతోషంగా ఉన్నారు. రైతులకు అన్ని విధాల అండగా ఉంటున్న సీఎం కేసీఆర్‌కే మా మద్దతు.

**–పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మేడికుంటపల్లి, మోటకొండూరు**

### 10 హెచ్‌పీ మోటర్లు అంటే భూగర్భ జలం పాతాళానికే.. త



పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వ్యవసాయం మీద అవగాహన ఉండి మాట్లాడుతున్నట్లు లేదు. 10 హెచ్‌పీ మోటర్లు, 3 గంటల కరెంటు అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు. 10 హెచ్‌పీ మోటరు కొనాలంటే లక్ష వరకు ఖర్చవుతుంది. రైతు అంత ఖర్చు భరిస్తాడా ? 10 హెచ్‌పీ మోటరుతో గంటకు ఎకరం పారుతదని అంటడు.. 10 ఎకరాలు ఉన్న రైతు 3 గంటల్లో ఎట్లా పారిస్తడు. 10 హెచ్‌పీ మోటర్లు వాడితే యాసంగి పంటకు నీళ్లు దొరుకుతాయా? భూగర్భజలాలు అడుగంటి కనీసం తాగడానికి కూడా నీళ్లు దొరకవు. కర్మగాలి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు 3 గంటల కరెంటే ఇస్తే రైతులంతా వ్యవసాయం బంద్ పెట్టాల్సిందే. గత పదేండ్లుగా సీఎం కేసీఆర్ పాలనలో రైతులంతా సంతోషంగా ఉన్నారు. మర్చిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎనకటి రోజుల్లా కరెంట్ కోసం మోటర్ల కాడ ఉండాల్సి వస్తుంది. కరెంట్ కోతల వాతలే మిగులుతాయి. రైతులంతా జాగ్రత్తగా ఉంటేనే 3 గంటల కరెంటుకు చెక్ పెట్టవచ్చు.

**–బూడిద భాస్కర్, రైతు, వలిగొండ**

### 3గంటల కరెంటుతో 3గుంటలు కూడా పారదు



టీపీసీసీ చైర్మన్ రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంటుతోనే పొలం పారుతుందని, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని మాట్లాడతున్నడు. మర్చిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంటే ఇస్తారు. కాబట్టి రైతులంతా జాగ్రత్తగా ఉండాలి. రేవంత్‌రెడ్డిది ఏనాడైనా వ్యవసాయం చేసిన ముఖమేనా?. 3 గంటల కరెంట్ ఇస్తే పొలాలు ఎలా పారుతాయి? 3 గంటల కరెంటుతో 3 గుంటల పొలం కూడా పారదు. అలాగే 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోమంటుండు. ఇది ఎంతవరకు కరెక్ట్. రైతులు ఎవరు కూడా 10 హెచ్‌పీ మోటర్లు వాడరు. ఒకవేళ అవే వాడితే బోర్లు బిక్కిపోవడం, లోఓల్టేజీ సమస్యతో ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం ఖాయం. ఈ విషయం కూడా తెలియకపోవడం ఆయన అవివేకానికి నిదర్శనం. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర వ్యవసాయానికి నాణ్యమైన 24 గంటల కరెంటు ఇస్తుండడంతో వీలును బట్టి పొలం పారిస్తున్నాం. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలలేదు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి మళ్లీ వెనుకటి కష్టాలు కొనితెచ్చుకోం.

**–లింగాల రాజయ్య, ఎన్‌జీ బండల్, తుర్కపల్లి**

### 3 గంటల కరెంటు అంటున్న కాంగ్రెస్‌ని బొంద పెట్టాలి



రైతులకు 3 గంటల కరెంటు చాలని, అంతకంటే ఎక్కువ ఇస్తే కరెంటు వృథా అవుతుందంటున్న కాంగ్రెస్‌ను బొందపెట్టాలి. వ్యవసాయం అంటే ఏసీ కార్లలో తిరగడం కాదు. మాకున్న 8 ఎకరాల భూమికి 3 గంటల కరెంట్ ఇస్తే ఎట్లా సరిపోతుంది. నాటిన వరి ఎండిపోవాల్సిందే. రైతులను మోసం చేసి, గోస పెట్టాలని చూస్తున్న కాంగ్రెసోళ్లు వ్యవసాయంపై సోయి తెచ్చుకోవాలి. నారు పోసినప్పుడు, అలుకుడు చేసినప్పుడు, దుక్కి దున్నేటప్పుడు, దున్నిన పొలం పారాలంటే 3 గంటలకు కరెంటుతో కష్టాల పాలుకావడం తప్ప పంట చేతికిరాదు. 3 గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెసోళ్లు బావులకాడికొచ్చి చూడాలి. ఆరుగాలం కష్టపడి కంటికి నిద్ర లేకుండా, కడుపు నిండా తిండి లేకుండా బావుల కాడనే పడుకొని కరెంటు వచ్చినప్పుడల్లా మోటర్లు పెట్టుకుంటూ ఇప్పటిదాకా మా తండ్రులు పడ్డ గోస మీకేం తెలుసు. సీఎం కేసీఆర్ సార్ వచ్చినంక కరెంటు గోస తీర్చిండు. కరెంట్ రాగానే మోటరు పెట్టుకొని కడుపునిండా తింటూ, కంటినిండా నిద్రపోతూ వరి పండిస్తున్నాం. ఇదంతా సీఎం కేసీఆర్ దయనే. దండగ అనుకున్న వ్యవసాయాన్ని పండుగలా చేసింది కేసీఆర్ సారే. అది కాంగ్రెసోళ్లకు కనిపిస్తలేదా? వ్యవసాయం గురించి తెలియని నాయకులు ఇయ్యాలొచ్చి 3 గంటల కరెంటు సరిపోతదనడం కరెక్ట్ కాదు. మళ్లీ రైతులను గోస పెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ వాళ్లను నమ్మొద్దు. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న సీఎం కేసీఆర్ సార్ వెంటే ఎప్పటికీ ఉంటాం.

**–బోయిని నర్సింహా, రైతు, మన్నెవారిపంపు, భువనగిరి అర్బన్**

### కాంగ్రెస్ మూర్ఖులకు కరెంటు కష్టాలు తెలియవు



ఎవుసం చేసిన వాళ్లకే రైతుల సాధక బాధకాలు తెలుస్తాయి. 3 గంటల కరెంటుతో సాగు చేయొచ్చని కాంగ్రెస్ నాయకులు చెప్పడం వారి మూర్ఖత్వం. ఎవుసం చేసే రైతు ఎవరైనా 10 హెచ్‌పీ మోటరు వాడుతారా? వాడితే ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటాయా? పేలిపోతే మళ్లీ ఎవడు బాగు చేయిస్తడు? సమైక్య పాలనలో కాంగ్రెసోళ్లు రాత్రిపూట కరెంటు ఇయ్యడంతో కుటుంబంలోని చిన్నపిల్లలను సైతం వదిలిపోవాల్సి వచ్చేది. కరెంటు కోసం బావుల దగ్గర జాగారణ చేసేవాళ్లం. కరెంట్‌షాక్‌తో, విషసర్పాలు కరిచి ఎంతో మంది రైతులు చనిపోయేవారు. సీఎం కేసీఆర్ పాలనతో ఇప్పుడు ఆ కష్టాలు తప్పినయి. మళ్లీ కాంగ్రెస్ నాయకులు 3 గంటల కరెంటు చాలు, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలనడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం. కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తుంటే కాంగ్రెసోళ్లకు కడుపు మంట ఎందుకో అర్థం కావడం లేదు. కాంగ్రెసోళ్లకు మళ్లీ పెత్తనం ఇస్తే కరెంటు కోతలు తప్పవు. రైతులమంతా జాగ్రత్తగా ఉండి కాంగ్రెస్‌కు బుద్ధి చెబుదాం.

**–నన్నూరి యాదిరెడ్డి, సిరిపురం, రామన్నపేట**

### పట్వారీ వ్యవస్థతో అరిగోస తప్పదు



గతంలో కాంగ్రెస్ హయంలో పటేల్, పట్వారీ వ్యవస్థతో ఎన్నో అవస్థలు పడ్డాం. మాకు గ్రామంలో 8 ఎకరాల భూమి ఉండగా, ముగ్గురు కొడుకులకు పట్టా చేసేందుకు అప్పటి పట్వారీకి దరఖాస్తు పెట్టాం. లంచం సైతం ఇచ్చాం. అయినా వారి పేరున రిజిస్ట్రేషన్ చేసేదంపకు 6 నెలలు పట్టింది. తాసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి విసిగిపోయాం. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ధరణి తేవడంతో అరగంటలోనే రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. ఉన్న భూమికి భద్రత కూడా ఉంటుంది. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పటేల్, పట్వారీ వ్యవస్థలతో భూములకు భద్రత కరువవుతుంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనే బాగుంది. మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి కావాలి.

**–దొనికన కాశయ్య, రైతు, తిరుమలాపురం, తుర్కపల్లి**

### ధరణి తీసేస్తే భూములన్నీ ఆగమాగమే



సమైక్య పాలనలో 20 గుంటల భూమిని రికార్డులోకి ఎక్కించేందుకు అరిగోస పడాల్సి వచ్చింది. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సార్ పెద్దమనసుతో తీసుకొచ్చిన ధరణితో మా భూరికార్డు భద్రంగా ఉంది. యజమాని వేలిముద్ర లేనిదే భూమి వేరేవాళ్లకు పట్టామారకుండా ధరణి పోర్టల్ ఉండడంతో ఎంతో భరోసాతో ఉన్నాం. మా బిడ్డ సెల్‌ఫోన్‌లో చూసి మా భూమి ఎంత ఉందో చెబుతుంది. అలాంటి ధరణిని కాంగ్రెసోళ్లు అధికారంలో వస్తే రద్దు చేస్తామనడం సరికాదు. ధరణిని రద్దు చేస్తే భూములననీ ఆగమైపోవడం ఖాయం. మళ్లీ పాత రోజులు వచ్చి రైతులు అష్టకష్టాలు పడాల్సిందే. మనకు తెలియకుండానే పట్టాలు మారిపోతాయి. మళ్లీ రికార్డులు సరి చేయాలని తాసీల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరగాల్సి వస్తుంది. జర మా భూ రికార్డులు సరిచేయండి సారూ అని పట్వారీల కాళ్లపై పడాల్సివస్తుంది. కాయకష్టం చేసి సంపాదించిన పైసలన్నీ పట్వారీలకు ఇయ్యాల్సి వస్తుంది. ధరణిని రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాల్సి ఉంది.

**–కుందనపల్లి పోచయ్య, రఘునాథపురం, రాజాపేట**

### ధరణితోనే పారదర్శకత



భూమి రిజిస్ట్రేషన్ల కోసం రైతులు రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగకుండా ఉండేందుకు సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. ఈ పోర్టల్ ఎంతో పారదర్శకంగా ఉంది. రిజిస్ట్రేషన్లు కూడా త్వరగా అవుతున్నాయి. కానీ, కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామంటున్నారు. ఇది రైతుల పాలిట శాపంలా మారనున్నది. గతంలో పట్టా కోసం అధికారులను బతిమిలాడాల్సి వచ్చేది. అయినా పని అయ్యేది కాదు. ఇప్పుడు భూమి కొనడం, అమ్మడం ఇట్టే జరిగిపోతున్నవి. పట్టా నకలు కూడా ఆన్‌లైన్‌లో క్షణాల్లోనే కొనుగోలు చేసిన వ్యక్తి పేరున వస్తుంది. ధరణి రద్దయితే మళ్లీ పాత పద్ధతితో ఎన్నో అవస్థలు పడాల్సి వస్తది. ధరణిని రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్‌కు రైతులంతా ఓటుతోనే బుద్ధి చెప్పాలి.

**–నరాల రమేశ్‌యాదవ్, హనుమాన్‌వాడ, భువనగిరి**

### ధరణితోనే భూ సమస్యలక చెక్



ధరణితోనే సులువుగా రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. ఇంతకుముందు భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఊర్ల పెద్దమనిషిని తీసుకొని పట్వారి దగ్గరకు వెళ్లేది. అయినా చుట్టూ నెలల తరబడి తిరిగేది. చివరకు పైసలు ఇచ్చిన పని చెయ్యకపోయేది. పనులన్నీ వదులుకొని ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేసేది. పైగా లేని పోని సాకులు చెప్పి రెవెన్యూ వాళ్లు భయపట్టించేది. ఇలాంటి ఇబ్బందులన్నింటికీ ధరణి చెక్ పెట్టింది. అలాంటిది కాంగ్రెసోళ్లు తాము అధికారంలోకి వస్తే ధరణిని తొలగిస్తామంటున్నారు. ఒకవేళ అదే జరిగితే మళ్లీ పాతరోజులే వస్తాయన్న విషయాన్ని గ్రహించి కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి రాకుండా ఓటుతో బండకేసి కొట్టాలి.

**–కూసుకుంట్ల పృథ్వీరాజ్‌రెడ్డి, పెద్దకొండూర్, చౌటుప్పల్**

### ధరణి రద్దు చేస్తే దరిద్రం చుట్టుకున్నట్లే..



రైతులకు భూసమస్యలు తలెత్తకుండా ఉండేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రద్దు చేస్తామనడం దుర్మార్గపు చర్య. రైతుల భూములకు తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పేరుతో రక్షణ కవచాన్ని తీసుకొచ్చారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు అరిగోస పడాల్సి వస్తుంది. ధరణి రద్దు చేస్తే దరిద్రం చుట్టుకున్నట్లే. గ్రామాల్లో ధరణి రాక ముందు భూ సమస్యలు అధికంగా ఉండేవి. ఒకరి భూమి మరొకరి పేరున ఉండేది. తరచూ గొడవలు జరుగుతూనే ఉండేవి. ప్రస్తుతం ధరణి పోర్టల్‌తో భూ సమస్యలకు పూర్తిగా చెక్ పడింది. ధరణి కొనసాగేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా ఉందాం.

**–బబ్బూరి రమేశ్‌గౌడ్, రైతు, నమాత్‌పల్లి, భువనగిరి కలెక్టరేట్**

### మళ్లీ పట్వారీల చుట్టూ తిరగాల్సిందే..



కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామంటున్నారు. కానీ, ధరణిని రద్దుచేస్తే రైతులకు మళ్లీ కష్టాలు తప్పవు. ధరణి లేకముందు భూ సమస్యల పరిష్కారానికి పట్వారీలు, తాసీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఖర్చుతోపాటు బేజారు అయ్యేవాళ్లం. ఎప్పుడైతే ధరణి తీసుకొచ్చారో అప్పటి నుంచి రిజిస్ట్రేషన్లు గానీ, చేర్పులు, మార్పులు గానీ వెంటనే జరిగిపోతున్నాయి. కాంగ్రెసోళ్లు అంటున్నట్లు ఖర్మకొద్దీ వాళ్లు అధికారంలోకి వస్తే ధరణి రద్దుచేసి భూమాత తెస్తామంటున్నారు. అదే జరిగితే రైతులకు మళ్లీ కష్టాలు తప్పవు. పట్వారీల చుట్టూ తిరగాల్సిందే. ధరణి రద్దుచేస్తామంటున్న కాంగ్రెస్‌ను ఓటుతో రద్దు చేయాల్సి ఉంది.

**–బుడమ రమేశ్, మైలారం, బొమ్మలరామారం**